లాలాపేటలో జోరు వాన



లాలాపేట: తార్నాక, లాలాపేట ప్రాంతాల్లో గురువారం రాత్రి జోరు వాన కురిసింది. లోతట్టు ప్రాంతాలు, ఫుట్‌పాత్ వ్యాపారులు, ద్విచక్ర వాహనదారులు తడిసి ముద్దైనారు. లాలాపేటలోని బస్తీల అంతర్గత రోడ్లన్నీ జలమయమయ్యాయి. మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లాయి. వర్షానికి కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

మూలం సంతకు విశేష స్పందన



లాలాపేట: గ్రామ భారతి 28 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం తార్నాకలోని మర్రి కృష్ణా ఫంక్షన్ హాల్‌లో 'మూలం సంత'(లెట్స్ గో బ్యాక్ టు రూట్స్)ను ఏర్పాటు చేశారు. దీనికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. 45 మంది రైతులు, గో, వ్యవసాయాధారిత ఉత్పత్తులతో కూడిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. గ్రామభారతి అధ్యక్షురాలు సూర్యకళ, సీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ట్రాఫిక్ విధుల్లో ఎన్ఎస్ఎస్ కేడెట్లు



సనత్‌నగర్: బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ట్రాఫిక్ విధులతో పాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెళ్లే మార్గంలో వారు కొద్దిసేపు రోడ్డుపై నిలబడి బందోబస్తు విధులను నిర్వర్తించారు. ఉదయం 9 సమయంలో పరేడ్‌గ్రౌండ్‌కు సీఎం కాన్వాయ్ వెళ్తున్న సమయంలో కళాశాలకు చెందిన 11 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రసూల్‌పురా చౌరస్తా, సీటీఓ జంక్షన్, బేగంపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, హెచ్‌పీఎస్‌ల వద్ద బందోబస్తు విధులతో పాటు ఆయా కూడళ్లలో రాకపోకలు సాగించే వాహనదారులకు, పాదచారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కృష్ణవేణి, భావన, భాగ్యలక్ష్మీ, నాజీయాసుల్తానా, యమున, హేమినా, వర్ష తదితరులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం



ఓపెన్‌జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌కాలనీలోని జీహెచ్‌ఎంసీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను స్థానిక కార్పొరేటర్ సామల హేమ, కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌తో కలిసి సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ గురువారం ప్రారంభించారు. అనంతరం పార్కులో మొక్కలు నాటారు. కాలనీవాసులతోపాటు స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో వేడుకలు



జాతీయ జెండాను ఎగురవేస్తున్న మందకృష్ణ మాదిగ

బౌద్ధనగర్: దేశంలో నెలకొని ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అంతరాలను నిర్మూలించడం ద్వారా స్వాతంత్ర్యాన్ని సంపూర్ణం చేసుకోవచ్చని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. పార్శిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోవింద్ నరేష్, సుబ్బారావు, పద్మజ్యోతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నిలయంలో చిన్నారుల సందడి



రసూల్‌పురా: బొల్లారం రాష్ట్రపతి నిలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. రాష్ట్రపతి నిలయం పరిపాలనాధికారి రజని ప్రియా జెండావిష్కరణ చేశారు. అనంతరం జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వివిధ పాఠశాలల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: సీఎం రేవంత్‌రెడ్డి పదవికి రాజీనామా చేసి అమరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, ఓయూ జాక్ చైర్మన్ డాక్టర్ కరాటే రాజు నాయక్ గురువారం డిమాండ్ చేశారు. కేవలం కొందరికి మాత్రమే రుణ మాఫీ చేసి మిగతా రైతులను విస్మరించారని ధ్వజమెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అలవి కాని హామీలతో ప్రజలను మోసగించిన సీఎం రేవంత్ రెడ్డి పాలన అనుభవం లేకపోగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.

మహిళా వర్సిటీకి గుర్తింపు ఇవ్వాలి

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ మహిళ విశ్వవిద్యాలయానికి చట్టబద్ధత కల్పించాలని పీడీఎస్‌యూ ఆలిండియా యూనివర్సిటీ కన్వీనర్ ఎస్.నాగేశ్వర్ రావు గురువారం డిమాండ్ చేశారు. రెండున్నరేళ్ల క్రితం స్థాపించిన మహిళా విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం చట్టబద్ధత కల్పించనందున ఇంత వరకు యూజీసీ గుర్తింపు లభించలేదన్నారు. తాజాగా ప్రకటించిన స్కిల్ యూనివర్సిటీకి చట్టబద్ధత కల్పించి మహిళ వర్సిటీని నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు.

జైహింద్

పంద్రాగస్టు సందర్భంగా రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం

వాడవాడలా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. స్వాతంత్ర్య వేడుకలు సనత్‌నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యోద్యమంలో అసువులు బాసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు పాఠశాలలు, వ్యాపార, వాణిజ్య కేంద్రాలు, ఇతర సంస్థల కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఆయా చోట్ల జరిగిన వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి వందన సమర్పణ చేశారు.



స్వామిరామానందతీర్థలో..ఎమ్మెల్సీ వాణీదేవి...



బోయిగూడ సున్నంబట్టీ ప్రభుత్వ పాఠశాలలో ..



బన్సీలాల్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...



అమీర్‌పేటలో ఎమ్మెల్యే తలసాని, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి..



జెక్‌కాలనీ లక్ష్మీనివాస్‌లో.. అధ్యక్షుడు చక్రధర్‌యాదవ్..



టెన్సన్ తాజిలేన్‌లోని ఫుట్‌పాత్ వ్యాపారస్తుల ఆధ్వర్యంలో..



ప్రకాష్‌నగర్‌లో ఎన్ఆర్ఐకు చెందిన యువ నేత అడపా అభిషేక్ ఆధ్వర్యంలో..



బ్రాహ్మణవాడీలో సీనియర్ కాంగ్రెస్ నేత విశాల్ సూదం..



వల్లభ్‌నగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో.. సబ్ రిజిస్ట్రార్ శృతి



సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



లాలాగూడలోని సౌత్ గ్రౌండ్‌లో మాట్లాడుతున్న డీఆర్ఎం భరతేష్‌కుమార్



తార్నాకలో బీఆర్ఎస్ నాయకులు



బోయిగూడ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....



బోలక్‌పూర్ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో...



మయూరిమార్గ్‌లో..కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి తదితరులు..



ఈద్గా అంబేద్కర్‌నగర్‌లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్



రసూల్‌పురాలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదా కేశవరెడ్డి



సనత్‌నగర్‌లో వెల్లాల రామ్మోహన్



అడ్డగుట్టలో 2200 అడుగుల భారీ జాతీయ పతాకంతో ర్యాలీ



జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ కంది శైలజ



వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మీ



తార్నాక చౌరస్తాలో మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి



శ్రీ దుర్గా హైస్కూల్‌లో..



తార్నాకలో..



మాణికేశ్వర్‌నగర్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యకిషన్‌రెడ్డి



అమర్‌టాకీస్ గల్లీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్



వారాసిగూడలో..



సీతాఫల్‌మండి చౌరస్తాలో రాజ్యసభ సభ్యుడు అనీల్‌కుమార్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు



కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో సీఈఓ మధుకర్ నాయక్, జాయింట్ సీఈఓ పల్లవి



ఓయూలో ఇన్‌చార్జి వీసీ దానకిశోర్

కంటోన్మెంట్‌లో ఎమ్మెల్యే శ్రీగణేశ్



ఎంసీఆర్ ప్రజాసేవ స్వచ్ఛంధ సంస్థ నేతృత్వంలో ..

ఆకట్టుకున్న విన్యాసాలు



జెండా వందనం చేస్తున్న రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్



ఆర్ఆర్‌సీ గ్రౌండ్‌లో విన్యాసాలు చేస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బంది

అడ్డగుట్ట: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సికింద్రాబాద్‌లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు ఆర్పీఎఫ్ పోలీసులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం, ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు విన్యాసాలు, సాంస్కృతిక నృత్యాలతో ఆకట్టుకున్నారు. లాలాగూడ రైల్వే వర్క్‌షాప్ సమీపంలోని గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సికింద్రాబాద్ డివిజన్ డీఆర్ఎం భరతేష్ కుమార్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మోతే శోభన్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



లాలాపేట: టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతే శోభన్ రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. గురవారం తార్నాకలోని తన నివాసంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి సమక్షంలో శోభన్‌రెడ్డి బర్త్ డే కేక్ కట్ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.